

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో బీఆర్ఎస్ మండల నాయకులు

ఎమ్మెల్యే పల్లాను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

తరిగొప్పుల, జనవరి 5: మండలంలోని అన్ని గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఆదివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్లాకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చిలివేరు లింగం, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, వంగ రామరాజు, భూస యాదగిరి, భూక్యా జూంలాల్ నాయక్, దామెర ప్రభుదాస్, ముక్కెర బుచ్చిరాజు, బెల్లం రాజు, భూక్యా రవి, రాజు, ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, నూకల కృష్ణమూర్తి, బత్తిని సురేందర్ గౌడ్, అంకం రాజారాం, యూత్ అధ్యక్షుడు మల్యాల సుధీర్, ఖాతా టోని పాల్గొన్నారు.

దండోరా జిల్లా కార్యదర్శిగా యాదగిరి

లింగాలఘనపురం, జనవరి 5 : మండలంలోని నెల్లుట్లకు చెందిన గడ్డం యాదగిరి దండోర కళామండలి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. వచ్చే నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమంలో భాగంగా ఆదివారం జనగామలో ఓంసాయి రామ్ గార్డెన్స్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. దండోర కళామండలి రాష్ట్ర బాధ్యులు గిద్దె రాంనర్సయ్య, గట్టగల్ల సంజీవ హాజరై దండోర కళామండలి కమిటీలను ఎంపిక చేశారు. జిల్లా కార్యదర్శిగా నెల్లుట్లకు చెందిన గడ్డం యాదగిరి, ఉపాధ్యక్షులుగా నల్ల అంజనేయులు, సలహాదారుగా కడారి శ్రీను, లింగాలఘనపురం మండల అధ్యక్షుడిగా గడ్డం రాజు, కార్యదర్శిగా చిందుమిడతపెల్లి పరశురాములు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, జాలన్న, మారపాక మనోహర్, ఉపేందర్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ మండల నూతక కార్యవర్గ సభ్యులు

ఆర్ఎంపీ, పీఎంపీల మండల కార్యవర్గం ఎన్నిక

బచ్చన్నపేట, జనవరి 5 : ఆర్ఎంపీ, పీఎంపీల నూతన మండల కమిటీని ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బైరగోని కనకాగౌడ్, అధ్యక్షుడిగా బండారి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా దొండుల ఉమామహేశ్, కార్యదర్శిగా రాపల్లి చక్రపాణి, కోశాధికారిగా నారా ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఇటికాల అభినయ్, కొతం రాము, మడూరి రమనాదం, బత్తుల రాజేందర్, ఎలికట్టె శ్రీనివాస్ గౌడ్‌ను ఎన్నుకున్నారు. నాయకులు అల్లి ఉమాకాంతం, కేతోజు భాస్కర్, మంతెన రమేశ్, ఏఎం కృష్ణ పాల్గొన్నారు.

నేడు ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం

హనుమకొండ, జనవరి 5 : మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ సోమవారం హనుమకొండ జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి 10.50 గంటలకు ఆర్ట్స్ కాలేజీలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. ఉదయం 11 గంటలకు ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం పిల్లలకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించే పార్కుకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించి గృహ నిర్మాణంపై సమావేశంలో పాల్గొని సాయంత్రం 3 గంటలకు బయలుదేరుతారు.

యూనియన్ భవన స్థలాన్ని పరిరక్షించాలి

కాశీబుగ్గ, జనవరి 5: వరంగల్ నగరం నర్సంపేట రోడ్డులోని అజంజాహి మిల్లు కార్మికుల యూనియన్ భవన స్థలాన్ని పరిరక్షించి, కూల్చిన స్థలంలోనే నూతన భవనం నిర్మించాలని మాజీ మేయర్ డాక్టర్ టీ రాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం భవన స్థలంలో 'మా నాన్న అజంజాహి మిల్లు కార్మికుడు' గ్రూప్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలతో నిరసన తెలిపారు. కమర్షియల్ కాంప్లెక్స్‌కు ఇచ్చిన అనుమతిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల భవనాన్ని కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజేశ్వర్‌రావు కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS

★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.

NTW-7708

CHANGE OF NAME

★I, KHAJA MOINUDDIN MOHAMMED, R/o.24-5-258, Fathima Nagar, Darga Rd, Kazipet Hanumakonda, TS-506004. Changed My Name As KHAJA MOIUDDIN MOHAMMED, S/o. WAHAB MOHAMMED ABDUL.

NT-337371

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నేడు కలెక్టరేట్ ఎదుట సీపీఎం ధర్నా

జనగామ చౌరస్తా, జనవరి 5 : జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం ఉదయం 11 గంటలకు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అన్నారు. ఆదివారం బాణాపురం, గిర్నిగడ్డ, అంబేద్కర్ నగర్, సాయి నగర్ ఏరియాల్లో ధర్నా ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రకాశ్ మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలనే డిమాండ్లతో ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ అజారుద్దీన్, మహేందర్, గౌసియా, నాజియా, లక్ష్మి, తిమోతి, వసంత, రజియా, లక్ష్మి, లలిత, రేణుక, పద్మ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : నిరుపేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపుతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తన్నట్లు సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో వేలాది మంది పేదలకు ఇళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడపాక యాకయ్య, కుర్ర ఉప్పలయ్య, చిలుముల భాస్కర్, తోడెంగల ఐలయ్య, కత్తుల రాజు, యార మోహన్, మునిగే నరసింహులు, మంద మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన'లో పడకేసిన వైద్యం

- ఆయుర్వేద, హోమియోపతి కేంద్రాల్లో పలుచోట్ల డాక్టర్లు కరువు
- సర్కారు నిర్లక్ష్యంతో రోగుల పాట్లు

వైద్యుడు లేక వృథాగా మారిన చెన్నూరులోని హోమియోపతి వైద్యశాల

పాలకుర్తి, జనవరి 5 : ఆయుర్వేద, హోమియోపతి దవాఖానల్లో డాక్టర్లు లేక రోగులకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. ప్రజాపాలన అందిస్తున్నామని కాంగ్రెస్ సర్కారు చెబుతున్నా డాక్టర్ల నియామకంలో అలసత్వం ప్రదర్శిస్తుండడంతో రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రస్తుతం జిల్లాలో ఏడు ఆయుర్వేద, రెండు హోమియోపతి దవాఖానలున్నాయి. ఆయుర్వేద దవాఖానలు తాటికొండ, చాగల్, అశ్వరావుపల్లి, నవాబుపేట, పెంబర్తి, జనగామ, పడమటికేశ్వాపూర్‌లో ఉన్నాయి. హోమియోపతిలో పెదమడూరు, చెన్నూరులో దవాఖానలు ఉన్నాయి. వీటన్నింటిలో రెండు చోట్ల మాత్రమే వైద్యులుండగా ఎక్కువ కేంద్రాల్లో డాక్టర్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

అక్కడ డాక్టర్ రాడు.. వైద్యం అందదు

అది పాత నియోజక వర్గ కేంద్రం.. ప్రజల ఆరోగ్యం కోసం 1996లో దివంగత మంత్రి ఎన్ యతిరాజారావు చెన్నూరులో హోమియో వైద్యశాల ఏర్పాటు చేయించారు. గత బీఆర్ఎస్ పాలనలో వైద్య సేవలు అందాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇక్కడ డాక్టర్ లేరు. దీంతో ఈ వైద్యశాలకు అటెండరే దిక్కయ్యారు. గతంలో ఇక్కడి వైద్యుడు నవాజ్‌ఆలీ ప్రజల్లో హోమియో వైద్యంపై అవగాహన కల్పించారని స్థానికులు చెబుతున్నారు. ఆయన ఉద్యోగ విరమణ ఆనంతరం హోమియో డాక్టర్‌గా ఎల్ మమత వైద్య సేవలందించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆరు నెలల క్రితం ఆమెను దేవరుప్పుల మండలం పెద్దమడూరుకు బదిలీ చేశారు. అప్పటి నుంచి చెన్నూరులో హోమియోపతి డాక్టర్ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదించినా ఫలితం లేదని మాజీ ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం హోమియో డాక్టర్‌ను నియమించకపోవడంతో రోగులకు వైద్యం అందడం లేదు. ప్రస్తుతం డాక్టర్ లేకపోవడంతో వారానికోసారి అటెండర్ వచ్చి తాళం తీసి వెళ్తాడని పలువురు తెలిపారు. అసలు చెన్నూరులో హోమియో దవాఖాన ఉన్నట్లా లేనట్లా అని మండిపడుతున్నారు. ఇప్పటికైనా వైద్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పరిశీలించి వైద్యుడిని నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

డిప్యుటేషన్లలోనే ఎక్కువ మంది డాక్టర్లు ..

జిల్లాలో ఆయుర్వేద, హోమియోపతి దవాఖానల్లో ఎక్కువ మంది డాక్టర్లు డిప్యుటేషన్లలో ఉన్నారు. పెదమడూరు దవాఖానలో వైద్యురాలు ఉన్నారు. తాటికొండ కేంద్రంలో డాక్టర్ సెలవులో ఉన్నారు. రెండు చోట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన కేంద్రాల్లోని డాక్టర్లు డిప్యుటేషన్‌లో ఉన్నారు. అన్ని దవాఖానల్లో వైద్య సేవలందించేందుకు చర్యలు తీసుకుంటాం.

–బీ రవినాయక్, ఆయుర్వేద శాఖ డిప్యూటీ డైరెక్టర్

అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తాం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 5 : రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని కోమటిగూడెంలో పొట్లపల్లి రాంచందర్ రావు సతీమణి పొట్లపల్లి సరళాదేవి జ్ఞాపకార్థం పల్లె దవాఖానకు స్థలం విరాళం ఇచ్చారు. ఇక్కడ రూ.20 లక్షలతో నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్‌ను పొట్లపల్లి రాంచందర్ రావు, జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని కంచనపల్లి, చిల్పూరు, పెద్దపెండ్యాల గ్రామాల్లో త్వరలోనే ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రులు, సబ్ సెంటర్లలో వైద్యులను నియమించడంతోపాటు మెడిసిన్‌ను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారిని సూచించారు. అనంతరం అక్కపల్లిగూడంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, రూ.12 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ కేంద్రానికి పీఆర్ డీఈ రాజగోపాల్‌తో కలిసి ఎమ్మెల్యే శ్రీహరి భూమిపూజ చేశారు. ఆరు నెలల్లో భవన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం కెనాల్‌పై బ్రిడ్జి నిర్మిస్తామని ఇచ్చారు. ఇప్పగూడెంలో రూ.75 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు కడియం శంకుస్థాపన చేశారు. శివునిపల్లిలో మున్నూరు కాపు సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇళ్లను అక్కపల్లిగూడెంలో 30, ఇప్పగూడెంలో 100 మంజూరు చేస్తామని, ఇక్కడ నాలుగు లైన్ల రహదారి విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిస్తానన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుభరోసాను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యా శిరీష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతి నర్సిరెడ్డి, భూపాల్‌రెడ్డి, గొడుగు రాజయ్య, మంద రాజు, పల్లె రవీందర్, తోట వెంకన్న, అజయ్‌రెడ్డి, పొగాకు సోమయ్య, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

దేవరుప్పుల, జనవరి 5: రైతుభరోసాపై అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ సర్కారు విస్మరించిన నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నేడు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఎకరానికి ఏటా రూ.15 వేలు ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దీనిని రూ.12 వేలకు కుదించారని విస్మరించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తీగల దయాకర్ తెలిపారు. ఓ వైపు పంట రుణాల మాఫీలో దగా చేసిన కాంగ్రెస్ పార్టీ, రైతుభరోసా పథకం అమలులోనూ మోసం చేస్తున్నదని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. నేటి ధర్నాకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని తీగల దయాకర్ పిలుపునిచ్చారు.

మాదిగ మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్

జనగామ చౌరస్తా, జనవరి 5 : హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం మాదిగ మేధావుల ఫోరం సమావేశం నిర్వహించారు. ఫోరం జిల్లా అధ్యక్షుడిగా యాసారపు కరుణాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఆరేపల్లి రాజేందర్ ఉత్తర్వులు అందజేశారు. కరుణాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నెరవేరుస్తానని హామీనిచ్చారు. తన నియామకానికి సహకరించిన గాదెపాక అనిల్‌కుమార్, డాక్టర్ రాజమౌళికి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు కిందికి దూసుకెళ్లిన పోలీస్ ఎస్కార్ట్ వాహనం

ఎస్సైతోపాటు డ్రైవర్‌కు గాయాలు

పెంబర్తి వద్ద రోడ్డు కిందికి దూసుకెళ్లిన పోలీస్ వాహనం

జనగామ రూరల్, జనవరి 5 : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పోలీసు ఎస్కార్ట్‌లోని ఓ వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎస్సైకి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం హైదరాబాద్ నుంచి వరంగల్ పర్యటనకు వెళ్తున్నారు. ఈ క్రమంలో హైవేపై పెంబర్తి శివారులోని కాకతీయ కళాతోరణం వద్ద పోలీసు ఎస్కార్ట్‌గా ఉన్న ఎస్సై చెన్నకేశవులు వాహనం అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లి చెట్ల పొదల్లో బోల్తాపడింది. ఈ ఘటనలో ఎస్సై చెన్నకేశవులు, డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వీరిని జనగామలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలిని జనగామ అర్బన్ సీఐ దాయోదర్‌రెడ్డి పరిశీలించారు. పెద్ద ప్రమాదం తప్పడంతో ఊపిరిపీల్చుకున్నారు.

శివునిపల్లి పాఠశాల అభివృద్ధికి రూ.60 వేలు విరాళం

శివునిపల్లి పాఠశాలలో పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 5 : మండలంలోని శివునిపల్లి జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రూ.60 వేలు విరాళం ప్రకటించారు. ఆదివారం హైస్కూల్‌లో హెచ్ఎం కే రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పాఠశాలలో 1980–1981లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. 45 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు కలుసుకుని నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఎన్ రాధాకిషన్ రావు, ప్రభాకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. వివిధ కారణాలతో మృతి చెందిన తొమ్మిది మంది స్నేహితులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండారు సుదర్శన్ రావు, వీటీ శ్రీనివాస్, కేసీ జాన్ బన్ని, సంజీవరెడ్డి, గంధం వేణు, సంపదాచారి, బీ భాస్కర్, జొన్నల మహేందర్, నూక రమేశ్, ఫకీర్ దాస్, ఎన్ సరళ, గోలి మాధవి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 5 : నిరుపేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించేలా పరపతి సంఘాలు కృషి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. ఆదివారం మండలంలోని శివునిపల్లి మున్నూరుకాపు పరపతి సంఘం ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. శ్రీహరి మాట్లాడుతూ పరపతి సంఘం ద్వారా నిరుపేద విద్యార్థులకు చేయూతనివ్వాలని కోరారు. మున్నూరుకాపు కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోట భిక్షపతి, కొంతం శ్రీనివాస్, తోట సత్యం, పింగిళి రాహుల్, తోట లక్ష్మీనారాయణ, సోమయ్య, గాండ్ల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత త్రైత సిద్ధాంత గ్రంథాల పంపిణీ

లింగాలఘనపురం, జనవరి 5 : ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర స్వామి రచించిన భగవద్గీత త్రైత సిద్ధాంత గ్రంథాలను ఆదివారం మండలంలోని సిరిపురంలో పంపిణీ చేశారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, హిందూ జ్ఞానవేదిక భువనగిరి, జనగామ, చేర్యాల కమిటీల అధ్వర్యంలో ధర్మప్రచారం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర స్వామి రచించిన ఆధ్యాత్మిక గ్రంథాలను ఇంటింటా పరిచయం చేస్తున్నామన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని వారు స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కమిటీల అధ్యక్షులు, సభ్యులు దేవేంద్ర, పంచాక్షరి, శ్రీనాథ్, శంకర్, లక్ష్మీనారాయణ, లింగస్వామి, భాస్కర్, రాము,శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దంసా ఫీడర్ చానల్ నుంచి పంటలకు సాగునీరు విడుదల

రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న కనకయ్య

జఫర్‌గఢ్, జనవరి 5 : మండలంలోని ఉప్పుగల్లు, తమ్మడపల్లి(ఐ), కోనాయిచలం గ్రామాల్లోని పంట పొలాలకు సాగునీరందించేందుకు గాను ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి దంసా ఫీడర్ చానల్‌కు నీటిని విడుదల చేశారు. మాజీ వైస్ ఎంపీపీ కడారి కనకయ్య అధికారులతో కలిసి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేశారు. కనకయ్య మాట్లాడుతూ దంసా ఫీడర్ చానల్ ద్వారా వ్యవసాయ అవసరాలకు నీటిని విడుదల చేయాలని ఇటీవల ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరామని గుర్తు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీహరి స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి థంసా ఫీడర్ చానల్ ద్వారా నీటిని విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారని ఆయన తెలిపారు. నీటి విడుదలతో మండలంలోని ఉప్పుగల్లు, తమ్మడపల్లి (ఐ), కోనూరు, కోనాయిచలం, సాగరంతోపాటు పలు గ్రామాల్లో పంటలకు సాగునీరందుతుందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రైతుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'తెలుగు శతక ప్రక్రియ'తో సమాజం ప్రభావితం

సత్యసాక్షి శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

పోచమ్మమైదాన్, జనవరి 5: పన్నెండో శతాబ్దంలో మొదలైన తెలుగు భాష శతక ప్రక్రియ ఇప్పటి వరకు తన ప్రాధాన్యం కోల్పోకుండా సమాజాన్ని ప్రభావితం చేస్తున్నదని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, ప్రముఖ కవి బన్న ఐలయ్య అన్నారు. హనుమకొండలోని ప్రాక్టీసింగ్ పాఠశాలలో కవి చిదిరాల సుధాకర్ రచించిన సత్యసాక్షి శతకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచ శతకాలను కలిపి ఒకే సంచికగా మార్చి ప్రచురించడం ఈ శతకం ప్రత్యేకత అన్నారు. కేయూ తెలుగు అధ్యాపకుడు డాక్టర్ మంథని శంకర్ మాట్లాడుతూ సుధాకర్ అణగారిన వర్గాల నుంచి వికసించిన దళిత శతక కవి అని కొనియాడారు. పుస్తక సమీక్షకులుగా అష్టావధాని చేపూరి శ్రీరాం పుస్తక రచనలో రచయిత నైపుణ్యాన్ని వివరించారు. కవి సమ్మేళనంలో మడత భాస్కర్, కొండా యాదగిరి, కరుణాసాగర్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

తేనె టీగల దాడిలో మహిళ మృతి

మమత (ఫైల్)

దేవరుప్పుల, జనవరి 5 : మండలంలోని పెదమడూరులో తేనె టీగల దాడిలో మహిళ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదమడూరుకు చెందిన కేమిడి సాగర్ భార్య మమత తన వ్యవసాయ బావి వద్ద ఆదివారం పనులు చేస్తుండగా చెట్టుపై ఉన్న తేనె తెట్టె నుంచి లేచిన తేనెటీగలు ఆమెపై దాడి చేశాయి. ఈ ఘటనలో స్పృహ కోల్పోయిన మమతను జనగామ ఏరియా దవఖానకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్వీ నేత

కేటీఆర్‌తో బీఆర్ఎస్వీ నేత మినలాపురం శ్రీనివాస్

బచ్చన్నపేట, జనవరి 5 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మండలం కొడవటూరుకు చెందిన బీఆర్ఎస్వీ నేత మినలాపురం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి పోరాడాలని కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

లింగాలఘనపురం, జనవరి 5 : మండలంలోని వనపర్తికి చెందిన ఇద్దరు విద్యార్థినులు అబకాస్ పరీక్షలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం జనగామలో నిర్వహించిన జోనల్ స్థాయి అబకాస్ పరీక్షలో పీవీఆర్ పాఠశాల నుంచి జూనియర్ విభాగంలో ఇద్దరు, సీనియర్ విభాగంలో ముగ్గురు పాల్గొన్నారు. జూనియర్ విభాగంలో రెండో తరగతి చదువుతున్న సూదగాని స్నితిక ద్వితీయ స్థానం, 5వ తరగతి చదువుతున్న గడ్డం రుద్ర ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరికి శిక్షణ ఇచ్చిన మాథ్స్ టీచర్ కోల శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

బాధితురాలిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

కొడకండ్ల, జనవరి 5 : అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని రామేశ్వరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కిషన్ తల్లి సత్తెమ్మ అనారోగ్యంతో హనుమకొండలోని ఆసుపత్రిలో చికిత